www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 25 ఏప్రిల్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



షాదీ మంజిల్ ప్రయివేటీకరణ సరికాదు : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 43వ డివిజన్ కోటమిట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన షాదీమంజిల్ ప్రయివేటీకరణకు కార్పొరేషన్ చేస్తున్న ఆలోచన విరమించుకోవాలని ఆవాజ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కార్పొరేషన్ కమిషనర్ ను కలిసిన ఆవాజ్ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ షాదీమంజిల్ ప్రయివేటీకరణ చేస్తే సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని, పరిస్థితిని అర్థం చేసుకొని మున్సిపల్ కార్పొరేషన్ షాదీ మంజిల్ నిర్వహణ బాధ్యత చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ, జిల్లా కార్యదర్శి షేక్ రసీద్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ అన్వర్, షేక్ బాషా, షేక్ రి యాజ్, సయ్యద్ రవూఫ్, సయ్యద్ సర్దార్ అహ్మద్, షేక్ చాన్ బాషా ఆవాజ్ నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నజీర్, షేక్ మీరా పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు భేఖాతర్..!

అధికారపార్టీ నేతల అండదండలతో ఏకంగా ఇరిగేషన్ కాలువను రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేశారు. స్వయంగా కలెక్టర్ జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని, రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అధికారపార్టీ నేతలకు బయపడి ఒక్క సెంటు భూమి కూడా అధికారులు స్వాధీనం చేసుకోలేదు. కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు చెత్తబుట్టలో వదేశారు. కలెక్టర్ చక్రధర్‌బాబు బదిలీపై వెళ్లడంతో ఇప్పుడు మళ్లీ విషయాన్ని రైతులు ముందుకు తెచ్చారు. ఇదే కాకుండా జిల్లా వ్యాప్తంగా 118 అక్రమ లేవుట్ల విషయం రెవెన్యూ, నుడా, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. తమ పంట కాలువను పూడ్చేస్తున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- అక్రమ లేవుట్‌లో చర్యలు శూన్యం
- ఇరిగేషన్ అధికారులు మౌనముద్ర
- యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని అల్లీపురం గ్రామంలో అక్రమ లేవుట్లు వేశారు. అధికారం మనదే కదా అడిగేదెవరున్నారు? ఏమో 6.30 ఎకరాలు ఇరిగేషన్ భూమును ప్లాట్స్‌గా మార్చేశారు. నుడా అధికారులు అనుమతి కూడా ఇవ్వడంతో అమ్మకాలు చేశారు. ఎనిమిది నెలల క్రితం అల్లీపురం గ్రామ రైతులు కలెక్టర్ చక్రధర్‌బాబుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. అధికారపార్టీకి చెందిన నేతలుండడంతో అధికారులు తటపటాయించారు. కలెక్టర్ సీరియర్ కావడంతో సర్వే నిర్వహించారు. ఇరిగేషన్ కాలువ ఆక్రమణకు గురైందని నిర్ధారణకు వచ్చారు. నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఇరిగేషన్ కాలువ గట్లు , ఇరిగేషన్ పొరంబోకు స్థలాన్ని ఆక్రమించి వేసు వేసినా , కలెక్టర్ ఉత్తర్వులు పట్టించుకోకుండా స్థలాలు రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తెలిసింది. పక్కా గృహ నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నుడా అనుమతులు ఉన్నాయో లేదో తెలియని పరిస్థితుల్లో ఐదు రోడ్లు, ఒపెన్ స్పేస్ అడుగు కూడా వదలకుండా, లేవుట్‌లో రూ.70 నుంచి రూ.80 కోట్ల వ్యాపారం జరిపినట్లు సమాచారం. నెల్లూరు రూరల్, టిడీపీ గూడూరు, ఇందుకూరుపేట మండలాల్లోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే లేబూరు, కోదూరు కాలువల గట్టు, కాలువ పొరంబోకు భూములను లేవుట్ లో కలిపేసుకున్న సమాచారం. రియల్టర్లు ఇష్టాను సారం వ్యవహరిస్తున్నా ఒక్క అధికారి కన్నెత్తి చూడడం లేదని తెలుస్తోంది. బలరదలకులను సిమెంట్ రోడ్లుగా మార్చేశారు..పల్లపు కాలువను పిల్లకాలువ చేశారు..కొత్తకాలువను ఏకంగా మాయం చేసేశారు. రియల్టర్లతో చేతులు కలిపిన రెవెన్యూ, ఇరిగేషన్, నుడా, కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు కలెక్టర్ ఉత్తర్వులను చెత్తబుట్టలో వేసి తమ పనులు తాము చేసుకుపోతున్నారని ఆ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఒక్క ప్లాటుకు రూ.లక్ష తీసుకుని రిజిస్ట్రేషన్ శాఖ, రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు విమర్శలున్నాయి. వెను వెంకటేని కార్పొరేషన్ అధికారులు భవన నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్లాన్ అప్రూవ్ ఇస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు.

అధికారులకు ఫిర్యాదు చేసిన రైతు ప్రతినిధులు

ఇరిగేషన్ కాలువలు కాపాడండి

ఉన్నతాధికారులకు ఫిర్యాదు

అల్లీపురం అక్రమ లేవుట్‌పై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కూర్మానాధ్‌కు తెలుగు రైతు తిరుపతి, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గాల అధ్యక్షులు రావూరు రాధాకృష్ణమనాయుడు, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఉత్తర్వును పక్కన పెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులు సారంగం గున్నయ్య, మస్తాన్ నాయుడు, కోదండరామ నాయుడు, పెంచల భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డితో పాటు వీరబోయిన గంగాధర్ యాదవ్, ముత్యాల శ్రీనివాసులు, మేకల అనిల్ కుమార్, మునిస్వామి, సతీష్, చింతా సీతారామయ్య, ఆవుల మునిరత్నం, ఊటుకూరు అవినాష్ జెసిని కలిసినవారిలో ఉన్నారు.

కార్పొరేషన్‌లో దౌర్జన్య కాండ

- ఎస్టీ మేయర్‌పై దురుసు ప్రవర్తన
- ఎంఎల్ఎ 'కోటంరెడ్డి' అనుచరులే టార్గెట్
- ముగ్గురు కార్పొరేటర్లపై మేయర్ ఫిర్యాదు
- కేసు పెట్టకుండా పోలీసులపై ఒత్తిడి

మేయర్ పోడియం వద్ద చుట్టుముట్టిన కార్పొరేటర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్‌లో నిర్వహించిన సమావేశం రసాభాసగా మారింది. మందిరంలో సిఎం ఫోటో ఏర్పాటు చేసిన అంశంపై చిన్నపాటి వివాదం వివాదాస్పదమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన పార్టీ గుర్తుతో కార్పొరేషన్ ఎన్నికల్లో 54 స్థానాలను గెలిచి, నేడు పదవి చేపట్టి నేడు ఆయన చిత్రపటాన్ని సమావేశ మందిరంలో పెట్టే విషయంలో అభ్యంతరకరమైన మాటలు మాట్లాడటం సరికాదంటూ మహిళా కార్పొరేటర్ మొయిళ్ల గౌరి, బొబ్బల శ్రీనివాసుల యాదవ్ మేయర్‌తో వాదనకు దిగారు. ఆ సమయంలో కార్పొరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి అజెండా పేపర్లను చింపివేస్తూ మేయర్‌గా కొనసాగే హక్కు లేదు.. మేయర్ రాజీనామా చేయాలంటూ పోడియం వైపుకు దూసుకెళ్లారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమావేశాన్ని వాయిదే వేసి ఛాంబర్‌లోకి వెళ్లే ప్రయత్నం చేసిన మేయర్‌ను అడ్డుకోవడం .. సభ్యుల మధ్య తోపులాట జరగటంతో మేయర్ మద్దతు దారులైన కార్పొరేటర్లు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మద్దతు దారులైన కార్పొరేటర్లకు వాగ్వివాదం జరిగింది. కొంత సమయానికి మేయర్ సమావేశ మందిరంలోకి ప్రవేశించగానే మళ్లీ వాగ్వివాదం జరిగింది. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ సలహా, సూచనల మేరకు మేయర్ తన మాటలను వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించడంతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో 79 అంశాలను చర్చకు ప్రవేశపెట్టారు. 43వ డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మించిన షాదీ మంజిల్ లీజుకు సంబంధించి పలువురు కార్పొరేటర్లు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. వివరిక ఈ అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు తీర్మానం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ మరోక అంశమైన కార్పొరేషన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనం వాడకుండా డీజిల్ వాహనం వాడుకుంటూ కార్పొరేషన్ నిధులను అనవసరంగా ఖర్చు చేయడంపై అభ్యంతరం తెలిపారు. దీనిపై సభ్యులు అధిక సంఖ్యలో అభ్యంతరం తెలియజేయడంతో ఆ అంశాన్ని పూర్తిగా తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భోజనం అనంతరం సమావేశం ప్రారంభం అయిన వెంటనే మేయర్ సమావేశంలో తనకు అవమానం జరిగిందని, దీనికి సంబంధించిన కార్పొరేటర్లపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని ప్రకటించారు. అనంతరం సమావేశ మందిరం నుంచి బయటకు వచ్చిన మేయర్ తన మద్దతు దారులతో కలిసి ప్రదర్శనగా దర్గామిట్ట పోలీసు స్టేషన్‌కు చేరుకొని మొయిళ్ల గౌరి, బొబ్బల శ్రీనివాసుల యాదవ్, మూలే విజయభాస్కర్‌రెడ్డిలపై ఫిర్యాదు చేశారు.

సిపిఎం జిల్లా కమిటీ ఖండన

గిరిజన మహిళా మేయర్ పొట్లూరు స్రవంతిని తోటి కార్పొరేటర్లు దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన మహిళ మేయర్ కావడంతో ఆగ్ర కులానికి చెందిన కొందరికి కంటగింపుగా తయారైందని ఓర్వలేక గిరిజన మహిళను కావాలని అవమానించారన్నారు.

ఎస్‌టి మేయర్‌పై దాడి హేయం : ఐద్వా

నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతిపై కౌన్సిల్ సమావేశంలో దాడి చేయడం హేయమైన చర్య అని ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనన్నారు. ఎస్‌టి మేయరప్ దాడి సిగ్గు చేటన్నారు. ఈ సంఘటనను తీవ్రంగాఖండిస్తున్నామన్నారు.

మళ్లీ జగనే కావాలని కోరుతున్నారు...!

ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివద్ధి పనులు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల మళ్లీ జగనే మాకు ముఖ్యమంత్రిగా కావాలని కోరుకుంటున్నారని ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. సోమవారం నగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పాలనలో భాగంగా ఇటీవల నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా రాష్ట్రం మొత్తం కోటి కుటుంబాలను చేరుకున్నామని అన్నారు. ఇప్పటి వరకు 80 లక్షల మిస్డ్ కాల్స్ ఇవ్వడం ద్వారా ప్రజల సంపూర్ణ మద్దతు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉందని అన్నారు. తాజాగా ఓ జాతీయ సంస్థ నిర్వహించిన సర్వేలో 2024 ఎన్నికల్లో 25 ఎంపీ స్థానాలకు గాను 24 స్థానాలు గెలుస్తాయని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తు ందని తెలిపిందన్నారు. సర్వే ఫలితాలు రావడంతో ప్రతిపక్షాలకు నిద్రపట్టడం లేదని, గతంలో కూడా ఇదే సంస్థ సర్వేలో చెప్పిన విధంఘానే ఫలితాలు రావడంతో ప్రతిపక్ష పార్టీల్లో భయం కనిపిస్తోందని అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు

మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాద యాత్ర ద్వారా ఇచ్చిన హామీలన్నింటిని నెరవే ర్చారని, ప్రతి ఒక్కరి సంక్షేమం తనదిగా భావిస్తూ నవరత్నాల పథకాలతో అందరికి ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు.ఇటీవల చుక్కల భూముల సమస్యలను పరిష్కరించడంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరస్తుందన్నారు. ఆర్బికెలు, వ్యవసాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.

ఒక్క పంచాయతీకీ అవార్డు రాలేదు...

టిడిపి నేత చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచాయతీ రాజ్ అవార్డుల్లో టిడిపి ప్రభుత్వంలో ప్రథమంగా నిలవగా, నేడు అథమం ఉందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరెడ్డి విమర్శించారు. సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 46 జాతీయ అవార్డులలో పొరుగు రాష్ట్రం తెలంగాణకు 13 వస్తే మన రాష్ట్రానికి ఒక్కటి కూడా రాలేదన్నారు. నారా లోకేష్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో అత్యధికంగా మన రాష్ట్రానికి రాగా,నేడు ఒక్క అవార్డు రాకపోవడడం పాలనకు దర్పం పడుతుందన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా,కేంద్ర ఇచ్చిన నిధులను కూడా లాక్కొని, పంచాయతీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామానికి మకుటంలేని మహారాజుగా ఒక్క వెలుగు వెలిగిన సర్పంచ్ లు, నేడు వైసిపి పాలనలో బిచ్చగాళ్ళ గా మారిపోయారన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా అయిన రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన నిధులు, విధులు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు స్వర్ణయుగం కాగా, వైసిపి పాలన

చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

చీకటి యుగం.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యంగా నారా లోకేష్ గారు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామాల స్వరుపాన్నే మార్చారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గ్రామాలలో దాదాపు 25 వేల కిలోమటర్ల మేర సిమెంట్ రోడ్లు వేశారు.దాదాపు 30 లక్షల ఎల్ ఈ డి బల్బులు ఎర్పాటు చేశారన్నారు.

తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని పొట్లూరు గ్రామానికి చెందిన చిరు వ్యాపారి పులిపాటి రాధకు టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆదేశాల మేరకు ఇంటూరి రాజేష్ కార్యాలయంలో తోపుడు బండి పంపిణీ చేయడం జరిగింది. టిడిపి నాయకులు ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, కాకు వేణు, మువ్వా మల్లికార్జున, సంగా రాము, పొడపాటి శ్రీను, బత్తిని వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీహరి, పిన్నంరాజు ప్రభాకర్, గోరంట్ల బ్రహ్మయ్య, గంగవరపు బ్రహ్మయ్య, బి వెంకయ్య పాల్గొన్నారు.

పాము కాటుకు రైతు మృతి

ప్రజాశక్తి- గుడ్లూరు : పాము కాటుకు రైతు మృతిచెందిన సంఘటన గడ్లూరులో సోమ వారం జరిగింది. పొలంలో పైరును పరిశీలించేందుకు వెళ్లిన చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు (60)నుపాము కాటు వేయడంతో బాధితున్నిప్రయివేటు వైద్యశాలకు తరలిం చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

పంట నష్టం వివరాలు సేకరించండి..

ప్రజాశక్తి -కందుకూరు : అకాల వర్షానికి దెబ్బతిన్న పంట నష్టం వివరాలు సేకరించాలని అధికారులను ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి చెప్పారు. ఆదివారం కురిసిన అకాల వర్షంతో పత్తి, మిర్చితో పాటు ఇతర పంటలు భారీగా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం ఇప్పించేందుకు కషి చేస్తామని చెప్పారు. మామిడి పంటకి గతంలో ఒక్కసారి మాత్రమే నష్టపరిహారం ఇచ్చాని,ప్రయత్నం చేస్తామని తెలిపారు.

నేలరాలిన మామిడి

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులో ఆదివారం రాత్రి మెరుపులు, ఉరుముల తోటి గాలి దుమారం వేయడంతో మామిడి కాయలు నేలరాలిపోయాయి. ఏపుగా ఎదిగిన పత్తి ఒరిగి నేలకు అంటుకుంది. రాలిన కాయలను చూసి రైతులు లబోదిబోమంటున్నారు. పరిశీలించి రైతులకు సహాయ సహకారాలు అందించాలని గుడ్లూరుకు చెందిన రైతు సంఘం నాయకులు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో కీర్తిశేషులు ఓరుగంటి ముసలయ్య భార్య జయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శివశంకర్ భార్య సుభాషిణి కుమార్తెలు స్వప్నిక, స్వాతికలు రూ.25116లు, సువర్ణ యంత్రానికి రూ.6116లు విరాళం అందజేశారు. కీర్తిశేషులు గుర్రం వెంకటేశ్వర్లు భార్య నవనీతమ్మ వారి కుమారులు రూ.25116లు, సువర్ణ యంత్రానికి రూ. 6116లు విరాళం ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి సమక్షంలోనిర్మాణ కమిటీ సభ్యులు వెంకట రెడ్డికి అందజేశారు.

'స్పందన'కు ఏడు అర్జీలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 7 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలకసంఘ కార్యాలయం కమీషనర్ ఛాంబర్‌లో జరుగు యువర్ కమిషనర్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వాహనాల వేలంపై విమర్శలు

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాసనగర్ వద్ద నున్న ఎస్‌ఈబి కార్యాలయంలో సోమవారం వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు.ఈ విషయాన్ని ఎస్‌ఈబి అధికారులు గోప్యంగా ఉంచారు. విలేకరుకు సమాచారం ఇవ్వలేదు. వాహనాలను అధికారుల బంధువులకు తక్కువ ధరకు అమ్ముకున్నట్లు చెప్పుకుంటున్నారు. ఎలాంటి ప్రకటన చేయకపోవడం వేలంపాట ఏర్పాటు చేయడంతో ఈ వేలం పాటకు ఎక్కువమంది వెళ్లలేదు అనే విమర్శలున్నాయి.

ఇంటింటా వైసిపి సర్వే

తోటపల్లిగూడూరు : మండలంలో "జగనన్నే మా భవిష్యత్" "మా నమ్మకం నువ్వే జగన్" అనే ప్రజామద్దత్తు సర్వే కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుందని మండల సచివాలయాల కమిటీ ఇంచార్జ్, జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వరిగొండ బిట్ 2 సచివాలయ పరిధిలోని తట్టుగొల పాళెంలో నాయకులు, మండలకో ఆప్షన్ సభ్యుడు సుభానీతో కలసి ప్రజా మద్దతు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

టిడ్కో ఇళ్లు.. నివాస స్థలాలు లేని నిరుపేదలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో పట్టాలు పంపిణీ చేసి, గృహ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు కల్లూరుపల్లి చెరువు ప్రాంతంలో జిల్లా అధికారులు కూల్చివేసిన గుడిసెలకు సంబంధించిన వారితో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బాధితులతో ఆందోళన చేపట్టారు. మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని కల్లూరుపల్లి ప్రాంతంలో దాదాపుగా 3 వేల మంది పేదలు ప్రభుత్వ స్థలంలో గత నెల రోజులుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తు న్నారన్నారు. పోలీసులు అత్యంత క్రూరంగా వ్యవహరించి నివాసాలను కూల్చారన్నారు. ఈ ఘటనను సిపిఎం ఖండిస్తుందన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల

కృష్ణయ్య మాట్లాడుతూ నిరుపేదల ఇళ్లను జెసిబిలు తీసుకొచ్చి కూల్చివేయడం దారుణమన్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, కిన్నెర కుమార్, ఒంగోలు సుధీర్, సిపిఎం రూరల్ కమిటీ సెక్రటేరియట్ సభ్యులు కొండా ప్రసాద్ ,రూరల్ కమిటీ సభ్యులు ఎస్ డి రఫీ అహ్మద్, ఒంగోలు సుధీర్, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు వంకదారి శ్రీనివాసులు, తరుణ్ ,మదన్, వేమాలమ్మ , రాజమ్మ,మల్లీ కార్జున, పెంచలయ్య ఆవాజ్ నెల్లూరు రూరల్ కార్యదర్శి ఎస్ డి .మీ పాల్గొన్నారు.

మోడీ పాలనకు చరమగీతం

ప్రజాశక్తి -వెంకటాచలం : మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. సిపిఎం సిపిఐ వెంకటాచలం మండల కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార భేరి సోమవారం మూడో రోజు అనికేపల్లి గ్రామంలో ప్రారంభమైంది. మండలం లోని అనికేపల్లి గ్రామంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఎం మండల కార్యదర్శి కష్ణయ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ మాట్లాడారు. మోడీ అమిత్ షా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. సిపిఎం పి సుధాకర్. ఎస్కే రఫీ. ఎస్ కే రసూల్. పి. కష్ణ. తుమ్మతాటి వెంకయ్య. టి. వేణు. పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి - లింగసముద్రం: మాయ మాటలు చెప్పి ప్రజల్ని నిలువునా మోసం చేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరితేరారని కందు కూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం లింగస ముద్రం పంచాయితీలోని బలిజ పాలెంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్,తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, టిడిపి ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి,నాయబ్ క్లస్టర్ ఇన్‌చార్జ్ బొల్లినేని నాగేశ్వరరావు,టిడిపి నేతలు బింకం శేషయ్య,ఉమ్మడిశెట్టి రాధక్రిష్ణ,మైలా రామ కేశవులు,బచ్చు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌కు గిరిజన సంఘాల మద్దతు

నెల్లూరు : నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మహిళా మేయర్‌ను తోటి కార్పొరేటర్లు అవమానకరంగా మాట్లాడటం, పథకం ప్రకారం సమావేశ మందిరంలో నెట్టివేసి దాడికి గురైన ఘటన అందరికీ తెలిసిందే. ఈ ఘటన వల్ల తీవ్ర మనస్తాపానికి గురైన గిరిజన మహిళా మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను ఆమె స్వగృహం చేరుకొని పలువురు గిరిజన సంఘ నేతలు పరామర్శించారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య జిల్లా అధ్యక్షుడు కష్ణయ్య తో పాటు పలువురు నేతల పాల్గొన్నారు

అర్జీలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమంలో నుడా వైస్ ఛైర్మన్ బాపిరెడ్డి, డిఆర్‌ఓ వెంకటనా రాయణమ్మతో కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. పేద ప్రజలు ఎంతో దూరం నుండి తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వస్తారని, అధికారులు మానవతా దక్పథంతో సత్వరమే స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలు పునరావతం కాకుండా, అధికారులు చూపే పరిష్కారం నిర్దిష్టంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. **ఎస్‌పి కార్యాలయంలో...** సామాన్య మధ్యతరగతి ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం లభించేందుకు ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తుందని ఎస్‌పి కె .తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో బాధితులనుంచి 85 ఫిర్యాదులు స్వీకరించారు.

కమిషనర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వికాస్ మర్మత్ ను ఏపి యన్ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా కమిటీ మదర్యాప పూర్వకంగా కలిసింది. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ఎన్‌జిఒ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు,నాయుడు. వెంకటస్వామి ఆధ్వర్యంలో కమిటి సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కోశాధికారి బండారుపల్లి. వెంకటేశ్వర్లు,ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు. రామకష్ణ, ఉపాధ్యక్షులు ఈదూరు. కరుణమ్మ, దొమ్మరాజు.కష్ణంరాజు, ఏ వీ కష్ణ కుమార్, సంయుక్త కార్యదర్శి ఈదూరు. విజయకుమార్,కడెం. రాజేంద్రప్రసాద్ ,నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా. రామకష్ణారెడ్డి, నగర కార్యదర్శి డేగల.మార్కండేయులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి -కందుకూరు : కోవూరు సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమాన్ని సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సర్పంచ్ మాధవరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రిక అయినటువంటి సచివాలయ వ్యవస్థ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తూ సచివాలయం వాలంటరీల ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన దేశంలోనే మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఎం ఎల్‌ఎల మానుగుంట మహీధర్ రెడ్డికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి స్వప్న, వీఆర్వో సతీష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కందుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి పి.విజయశేఖర్ అధ్యక్షతన ఎంపిపి ఇంటూరి సుశీల, జడ్‌పిటిసి తోట్టెంపూడి ఆనసూర్య, గ్రామ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించడం జరిగింది.

తోటపల్లిగూడూరు : ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్ విమర్శించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరిగింది. సర్పంచ్ ఇంగిలాల చైతన్య మాట్లాడారు. తోటపల్లిగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ర్ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత హాజరయ్యారు.

లింగసముద్రం : జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా మాలకొండరా యునిపాలెం పంచాయితీ జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైంది. సోమవారం నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యలయంలో గ్రామ సర్పంచ్ వంటేల శ్రీని వాసులును జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, జిల్లా పరిషత్ సిఈఓ ఘనంగా సన్మానించి, అవార్డును,ప్రశంసా పత్రాని అందజేశారు. సర్పంచ్ వంటేల శ్రీనివాసులు మాట్లాడారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి సహకారంతో పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



అవార్డు అందుకుంటున్న వంటేల శ్రీనివాసులు

లక్ష కుటుంబాలు సర్వే : మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో మెగా సర్వే దావత్ర లక్ష కుటుంబాలను కలిసినట్లు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం మహీధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. కందుకూరు నియోజకవర్గంలోని 75శాతం కుటుంబాలను గహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజా అభిప్రాయం సేకరించారన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల మందితో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం మెగా సర్వే చేపించడం సాహసోపేత నిర్ణయమన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.



సోషల్ మీడియాపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో ఐటిడిపి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. నెల్లూరు పార్లమెంట్ ఆర్‌టిసి ట్రైనర్ గొట్టిపాటి మనోరమ, పార్లమెంట్ ఐటిడిపి కో ఆర్డినేటర్ షేక్ రసూల్, హౌస్ మ్యాపింగ్ కోఆర్డినేటర్ కార్తీక్, కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం తదితరులు హాజరయ్యారు. ఆర్‌టిసి మన టిడిపి యాప్‌ల నిర్వహణ, హౌస్ మ్యాపింగ్ అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఇంచార్జ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేలా యాప్‌లను వినియోగించుకోవాలన్నారు.

యువతకు అండగా టిడిపి : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావును కరేడు గ్రామ ఆది ఆంధ్ర కాలనీ యువకులు కందుకూరు పట్టణంలోని పార్టీ కార్యాల యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.కాలనీలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నాగేశ్వరరావు కాలనీ వాసులకు టిడిపి అండగా ఉంటుందన్నారు. మండల తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, బూత్ కన్వీనర్ పున్నేపల్లి శ్రీనివాసులు, కరేటి శివరాం, పున్నేపల్లి దయాసాగర్ ఉన్నారు.

'చిల్లకూరు'కు పితృవియోగం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి, విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డికి పితృవియోగం కలిగింది. సుదీర్ రెడ్డి తండ్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ చిల్లకూరు రామకృష్ణారెడ్డి(సిఆర్. రెడ్డి) (80) సోమవారం మృతిచెందారు. ఆయన మృతిపట్ల వైసిపి నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు రామ కృష్ణారెడ్డి మృత దేహాన్ని నివాళి అర్పించారు. తోటపల్లిగూడూరు మండల వైసీపీ నాయకులు, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఇసనాక రమేష్ రెడ్డి, తలమంచి సురేంద్ర బాబు, తదితరులు సందర్శించి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా రైతు నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బసినేని పల్లి పంచాయతీలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించిన అనంతరం ఆయన సచివాలయంలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసినేని పల్లి పంచాయతీలో సుమారు 150 ఎకరాలలో మొక్కజొన్న పంటను వేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల ఈనెల 21వ తేదీన వచ్చిన అకాల వర్షానికి పంట మొత్తం దెబ్బతిని భూమి పాలయిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే అధికారులు పంటను పరిశీలించి న్యాయం రైతులకు చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల నాయకులు కోడే రమణయ్య, రైతులు రమణారెడ్డి ,మౌలా సాహెబ్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో విచారణ

ప్రజాశక్తి-సీతారామపురం: అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీలో సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సూపర్వైజర్ తేజస్విని, శారదమ్మలు హెచ్చరించారు. గత శుక్రవారం సీతారామపురం హరిజనవాడలోని అంగన్వాడీ సెంటర్ నుండి సరుకులు బయటకు తరలిస్తున్నట్లు వచ్చిన కథనాలు మేరకు స్పందించిన ఉదయగిరి ఐ సి డి ఎస్ పిడి పద్మజ లావణ్య ఇరువురి సూపర్వైజర్లను విచారణ అధికారులుగా సీతారామపురం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రానికి సోమవారం పంపారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి లబ్ధిదారుల సమక్షంలో పౌష్టికాహార పంపిణీ పై విచారణ చేపట్టారు. పలువురు లబ్ధిదారులు సక్రమంగా తమకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సిబ్బంది అందించడం లేదని ఆరోపించారు. అర కొర సరుకులు గుడ్లు పంపిణీ చేస్తున్నారని ఇదేమిటని ప్రశ్నించిన వారిపై వ్యక్తిగత దూషణలకు సిబ్బంది పాల్పడుతున్నారని ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త సరిగా విధులు నిర్వహించడం లేదని ఆయా మాత్రమే అంగన్వాడీ కేంద్రాన్ని నడిపిస్తుందని పలువురు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ చేపట్టిన అంగన్వాడీ సూపర్వైజర్లు లబ్ధిదారుల వద్ద నుంచి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించి సమగ్ర నివేదికను ఉదయగిరి సిడిపిఒకు అందిస్తామన్నారు. కేంద్ర నిర్వహణలో సమయ పాలన పాటించాలని పౌష్టికాహార పంపిణీ సజావుగా చేపట్టి మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి హితవు పలికారు.

ఉత్తమ పంచాయతీకి పురస్కారం

ప్రజాశక్తి-మర్రిపాడు: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు గల గ్రామపంచాయతీ విభాగంలో బూదవాడ గ్రామ పంచాయతీకి జిల్లాస్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారం లభించింది. ఈ అవార్డును సర్పంచ్ మంచాల హరిబాబు, జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో సోమవారం అందుకున్నారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఒ చిరంజీవి, మండల జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్లు మాధవరెడ్డి, వెంకటయ్య, రామయ్య, వైసిపి నాయకులు ప్రతాపరెడ్డి, రామకృష్ణ శివ వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు మండలం వాసిలి పంచాయతీ అవార్డు అందుకుంది. సోమవారం నెల్లూరుజిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వాసిలి గ్రామ పంచాయతీ తగినంత నీరు కలిగిన పంచాయతీగా ఎంపికైంది. దీంతో గ్రామ సర్పంచ్ చెలికె రమా హరిబాబును జిల్లా పరిషత్ చైర్మెన్ ఆనం అరుణమ్మ, ఆత్మకూరు జెడ్పిటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, జెడ్పి సీఈఓ చిరంజీవి ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మర్రిపాడు జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పర్వీన్, హరిబాబు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అనంతసాగరం: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా మండలంలో 15 పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తతీయ అవార్డులు వచ్చాయి. 15 పంచాయతీలలో ఐదు అవార్డులను సొంతం చేసుకున్నాయి. పడమటి కంభంపాడు, కొత్తపల్లి, రెండు అవార్డులను సొంతం చేసుకున్నాయి. సోమశిల,గౌరవరం మంచాల పల్లి దేవరాయపల్లి బిట్టు-2,ఒక పంచాయతీ అవార్డు గెలుపు కున్నాయి.అనంతసాగరం ఉప్పలపాడు వెంగంపల్లి బెడు సుపల్లి ఇసుకపల్లిలు ఉన్నాయి.ఈ పంచాయతీ అవార్డులో 50శాతం శాతం మహిళ సర్పంచులు ఉన్న పంచాయతీలు ఎన్నికయ్యాయి. కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి, విస్తరణ అధికారి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కలిగిరి +నెల్లూరు జెడ్పి సమావేశ మందిరంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకల్లో పంచాయతీల ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు.ఈ కార్యక్రమంలో కలిగిరి మండలం నాగసముద్రం గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు దక్కింది. జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈఓ, డీఓవో చిరంజీవులు సర్పంచ్ డి. శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ వెలుగోటి మధుకు అవార్డు అందించి సన్మానం చేశారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు అదనపు పోషకాహారం

ప్రజాశక్తి-మర్రిపాడు: క్షయ వ్యాధిగ్రస్తులకు అదనపు పోషకాహారమైన రాగి పిండి, గోధుమపిండి, నూనె, పచ్చి శనగలు, కందిపప్పు, ఐ స్టోన్స్, ఎండుద్రాక్ష, బాదం పప్పు, ఎండు ఖర్జూరం మొదలైన తొమ్మిది రకాల బలవర్ధకాలు నెలవారీ ఆహారాన్ని అందించారు.ఈ అదనపు ఆహారం సమకూర్చుటకు వైద్యాధికారులు, సిబ్బంది తమ వంతు సహకారం అందించారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతు వలన టిబి వ్యాధిగ్రస్తులు ఉపశమనం పొందడమే కాకుండా త్వరిత గతిన క్షయ వ్యాధి నుండి ఉపశమనం పొంది వారి ఆరోగ్యం తో పాటు కుటుంబం ఆర్థికంగా బలోపేతమై రేటును తగ్గిస్తారన్నారు. 2025 నాటికి క్షయ వ్యాధిగ్రస్తులు లేకుండా చూడడమే ప్రభుత్వధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు గోపీనాథ్, సిహెచ్ఒ.రోశిలిన్ క్షయ ఆర్గనైజర్, పి.వెంకటేశ్వర్లు, సబ్.యూనిట్ అధికారి ఎస్.జి.నౌషాద్ బాబు, మండల విస్తరణ అధికారి ఎస్.కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మండలంలోని మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం టీబీ రోగులకు న్యూట్రిషన్లను డాక్టర్ రాకేష్, అస్పత్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్లో భాగంగా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పీహెచ్సీ పరిధిలో 10 మంది టీబీ రోగులకు న్యూట్రిషన్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ కొలగాని వెంకటేశ్వర్లు, చల్లా సుధాకర్, పీహెచ్ సీ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డు భవనాల శాఖ డి.ఇ.ఆఫీస్ వద్ద ధర్నా చేసి,అనంతరం డి.ఇ. బి. నాగేంద్రబాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి. పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో ఉండే పెద్దపవని బస్టాండ్ ప్రధానమైంది.మధ్యలో రైల్వే లైన్ ఉన్నందున తరుచూగా గేట్ వేయడం వలన పట్టణ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాలు, దూర ప్రాంతాల నుండి పట్టణానికి రోజు వేల మంది ప్రజలు వచ్చి పోతుంటారన్నారు. రైల్వే గేట్ వలన గంటల సమయం ప్రయాణికులు అక్కడ ఆగుతుంటారన్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రభుత్వం 2009 వ సంవత్సరం లో సుమారు 43 కోట్లు అంచనా తో శంకుస్థాపన చేశారన్నారు. అప్పటి నుండి బ్రిడ్జి నిర్మాణం జరిగినా కూడా అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు జరగలేదన్నారు.ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు మారుతున్నా బ్రిడ్జి, రోడ్డుపనులు పూర్తికాలేదన్నారు.ఇప్పటికైనా శాసన సభ్యులు స్పందించి,బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మధుసూదనరావు, పి.తిరుపాలు, పి.సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు వై.కృష్ణ మోహన్, కె.జాన్ డైసీ నాయకులు పెంచలనరసింహా, పి.కోటేశ్వరరావు, సత్యతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాలకు అండగా ఉంటా

రాజ్యసభ సభ్యులు బీద వెల్లడి

మాట్లాడుతున్న ఎంపి బీద మస్తాన్‌రావు

ప్రజాశక్తి-అల్లూరు
బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఇస్కపల్లి పంచాయతీ పరిధిలోని ఇస్కపల్లి శంభుని పాలెం, దళితవాడ, జవ్వాగు దళితవాడ,ఎస్టీ కాలనీ సాల్ట్ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమను పెట్టుబడిగా పెట్టి సాగు చేసిన ఉప్పుని విక్రయించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన మౌలిక వసతులు లేక అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్న స్థితిలో ఉప్పునకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఇక్కడ ఉప్పు తెల్లని ఆకారంలో చాలా నాణ్యంగా ఉంటుందని కితాబిచ్చారు. ఈ పంచాయతీలో అనేకమంది పేదరికంతో రెక్కాడితే కానీ డొక్కాడని స్థితిలో ఉన్నారని విచారం వ్యక్త పరిచారు. తీర ప్రాంతంలో 8 సొసైటీలకు సంబంధించి కొన్ని వందల ఎకరాలు ఉప్పు భూములు ఉన్నప్పటికీ అందులో అధిక శాతం ప్రజలు ఎకరం, అరకరం కలిగి ఉన్నారని తెలియపరిచారు. సరైన మార్గం లేకపోవడంతో రూపాయి వస్తువుని అర్ధరూపాయికి అడుగుతున్నారని ఇది చాలా అన్యాయమంటూ తీవ్రంగా ఖండించారు. వారి బాధలను అర్థం చేసుకొని 2 కోట్ల రూపాయల మేర అభివద్ధికి ప్రణాళిక రూపొందించి మొదటి విడత 48 లక్షల వ్యయంతో 8 కిలో మీటర్లు రాజ్యసభ నిధులతో గ్రావెల్ తో రోడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే వారంలో టెండర్లను పిలుస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రధానంగా మత్స్యకార గ్రామాలలో మౌలిక వసతులు లేవని కాపులతో కలసి మాట్లాడి వసతులు ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యానించారు. ఏడాదికి రాజ్యసభ నిధులు 6 కోట్లు వస్తాయని దేశంలో ఎక్కడైనా ఈ నిధులు కేటాయించుకోనే అవకాశం ఉందన్నారు. సొంత మండలం, స్వగ్రామం, కావలి నియోజకవర్గానికి తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులను ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.గతంలో అల్లూరు చెరువులో ఏర్పాటుచేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ద్వారా గోగులపల్లి, సింగిపేట పలు గ్రామాలకు నీరు సరఫరా కాగా ప్రస్తుతం అల్లూరు టౌను కూడా నీళ్ల అందడంలేదని వివరించారు. చెరువులో పూడిక తీయించి 70 లక్షల వ్యయంతో సిమెంట్ ఛానల్ ఏర్పాటు చేసి దాహార్తిని తీరుస్తామని తెలియజేశారు. ఇస్కపల్లి పంచాయతీ ప్రజలకు బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎకరాన్ని 18 లక్షల చొప్పున 9.50 సెంట్ల భూమిని కొనుగోలు చేసి కలెక్టర్‌కి రిజిస్టర్ చేశామన్నారు. హరిజనవాడ, అరుంధతీయవాడ, శంభుని పాలెం, ఇస్లామాబాద్ కాలనీ, జువ్వాగు, కుద్రు లబ్బి పాలెం ప్రాంత వాసులకు జగనన్న కాలనీగా నామకరణం చేసి నుడా పరిధిలో ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. అందులో ప్రభుత్వ పాఠశాల, అంగనవాడీ భవనం, రైతు భరోసా కేంద్రం ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో అన్ని వసతులు సమకూర్చి ఇస్తామన్నారు. ఈనెల 26వ తేదీన కావలి ఎమ్మెల్యే, మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో 1200 టిడ్కో ఇళ్లను పంపిణీకి రంగం సిద్ధం చేశామన్నారు. ఇటీవల తూర్పు గోగులపల్లి పంచాయతీలో షార్ట్ సర్క్యూట్ తో గిరిజనుల ఇల్లు కాలిపోగా వారికి ప్రభుత్వం ద్వారా ఇళ్లను ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియపరిచారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దండా కష్ణారెడ్డి, నీలం సాయికుమార్, కోడూరు సాధక్ కుమార్ రెడ్డి, ఎంపీపీ దర్శి గుంట శశిరేఖ, బీద రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
గ్రామాల అభివద్ధి లక్ష్యంగా పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలుత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అభివద్ధి చేసేందుకు పంచాయతీరాజ్ వికేంద్రీకరణ చట్టాలను తీసుకొచ్చారని, గ్రామీణ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ దిశగా కష్టపడాలని సూచించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ఇంకా ప్రజలకు అందుబాటులోకి. తెచ్చారని తెలిపారు ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీటీసీ గడ్డం సుచిత్ర,విస్తరణాధికారి ఉషారాణి, సర్పంచ్ లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, పట్టెడ చంద్రశేఖర్, రాచగొర్ల ఆదిలక్ష్మమ్మ, సతీష్, కటారి దొరసానమ్మ, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి

అంతర్జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరిపే అర్హత వైసిపి ప్రభుత్వానికి లేదని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ సర్పంచులకు రావాల్సిన విధులు, నిధులు ఇవ్వకుండా సర్పంచులను కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చారని ఎద్దేవా చేశారు. 11వ, 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వారికి ఇవ్వకుండా పక్కదారి మళ్లించి నవరత్నాలకు ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సర్పంచులుగా గెలిచినవారు తాము ఎందుకు సర్పంచ్ గా గెలిచాము అని పశ్చాత్తాప పడుతున్నారని దుయ్యబట్టారు. కనీసం సర్పంచులు గ్రామాలలో అవసరాలు ప్రజలకు తీర్చలేని స్థితిలో ఉన్నారు ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ దినోత్సవం చేయడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచా యతీలకు రావాల్సిన విధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కలిగిరి

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం ఈరోజు కలిగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెట్టుకురు శిరీష, పాలురు మాల్యాద్రి రెడ్డి పాల్గొనడం జరిగింది. పంచాయతీరాజ్ వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన బలోపేతం అవుతుందన్నారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఉదయగిరి

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగే కార్యక్రమంకు ముఖ్య అతిథిగా నెల్లూరు జడ్పీ సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్ ఎంపీడీవో మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా గాంధీజీ ఆశయాలను ఆచరణలో సచివాలయం వ్యవస్థతో సంక్షేమ పథకాలు పారదర్శకంగా ఎలాంటి అవినీతి లేకుండా రికార్డు స్థాయిలో అమలుచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. అనంతరం బండగానిపల్లి సర్పంచ్ లక్కు రవణమ్మ, శకునాలపల్లి కార్యదర్శి కరీముల్లా, పంచాయతీ రాజ్ ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రేణుకా ,ఇఒపిఆర్‌డి మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ సీతారామరాజు, మండల కోఆర్డినేట్ గాజుల ఇమ్రాన్ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో సోమవారం 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ కరిమున్నిసా, ట్రాఫిక్ అధికారి కల్పన తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండాకాలం పూర్తయ్యేంత వరకు తాము ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. డిపో మేనేజర్ కరిమున్నిసా మాట్లాడుతూ ఆర్టీసీ డిపో వద్ద మంచినీటి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, వారి మిత్ర బందానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. డిపో వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం అందరికి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో మండల వైసీపీ నాయకులు చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ,ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం మంచినీటి మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు మజ్జిగను, మంచినీటిని అందజేశారు.వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి, రావుల ప్రసాద్ గౌడ్, నియోజకవర్గ సర్పంచ్ సంఘం నాయకులు చందన్ కుమార్, పట్టాభి రామిరెడ్డి, కరిముల్లా, రామారావు, దేవసహాయం, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌కు ప్రత్యేక అధికారాలు

ప్రజాశక్తి-అల్లూరు: మండల కేంద్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీదేవి మాట్లాడుతూ రాజ్యాంగంలో కొన్ని ఆర్టికల్ ద్వారా పంచాయతీ రాజ్ కు ప్రత్యేక అధికారాలను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఓ పిఆర్ డి పెంచల వీరేంద్ర మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల సహకారంతో 1992 ఏప్రిల్ 24 న పంచాయతీరాజ్ ను ఆమోదించారని తెలియ జేశారు . తదుపరి పలువురు మహిళలకు సన్మానించి బహుమతులు అందజేశారు.

ప్రధాని మోడీని గద్దెదింపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: మతోన్మాది బిజెపి ప్రభుత్వంను గద్దె దింపాలని బిజ్జంపల్లి కొత్తపల్లి శాఖ కార్యదర్శులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని బి జ్జం పల్లి గ్రామంలో ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంకుశ విధానాలను అనుసరిస్తున్న ప్రధాని మోడీని ఇంటికి సాగనంపాలని ప్రతి ఒక్కరూ సహరించాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య, ఈ. తిరుపతయ్య, నాయబ్ పాల్గొన్నారు.



బాబా వారి ఆరాధనోత్సవం

ప్రజాశక్తి-కావలి: స్థానిక ఐదులాంతర్ల సెంటర్ సర్వభట్ల వారివీధి, ఆనంద సాయి నిలయంలో సోమవారం భగవాన్ సత్య సాయిబాబా ఆరాధనోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన, 8 గంటలకు స్వామికి పంచామత అభిషేకం, 10 గంటలకు వందలాది మంది మహిళలు చేసామూహిక లక్ష మల్లెల పూజ, మధ్యాహ్నం 12 గంటలకు నారాయణ సేవ, సాయంత్రం 6 గంటలకు స్వామివారి చిత్రపటంతో గ్రామోత్సవం దిగ్విజయంగా జరపబడినవి,రాత్రి 8 గంటలకు స్వామి వారికి మంగళ హారతులు ఇచ్చి భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కన్వీనర్లు కొత్తూరు సత్యనారాయణ, కర్నాటి సుబ్బారావు, తెలియజేశారు.



రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో భూ సమస్యలు ఆర్డీఓ దష్టికి వచ్చాయన్నారు. మండలంలో భూసే కరణ జరుగు తుందని భూములు కోల్పోతున్న రైతుల భూములలో పండ్ల మొక్కలు, పైపులు, కట్టడాలు, చెట్లు ఉన్నచో నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. కార్యక్ర మంలో తహశీల్దార్ హేమంత్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

ప్రజాశక్తి-సంగం: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ గోపి సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన 14 పంచాయతీల సర్పంచ్‌లకు వైసీపీ నాయకులతో కలిసి ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భ ంగా వారికి అవార్డులు ప్రదానం చేశారు. పంచాయతీ అభివద్ధికి అందరూ మరెంతో తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయ కులు రఘునాథ్ రెడ్డి, కరిముల్లా, ఫణీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

నూతన లేబొరేటరీ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: వైద్య రంగంలో ఇప్పటికే తన ప్రతిభను చాటుకున్న డాక్టర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మరో నూతన ల్యాబ్ విభాగంకు శ్రీకారం చుట్టారు. బ్రిడ్జి సెంటర్ వద్ద బాల్యంలోని తమ నివాస భవనంలో తన తండ్రి ప్రసాద్ పేరుతో ఆధునిక లేబొరేటరీ ఏర్పాటు చేయగా, ఆదివారం ఎంఎల్‌ఎ ప్రతాప్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఆదిలక్ష్మి, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, డాక్టర్ కె.మాధవరెడ్డి, డెంటిస్ట్ కొండారెడ్డి, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్.విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు జయప్రతాప్ రెడ్డి, తదితరులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

1నుంచి రిలే నిరాహార దీక్ష

కావలి: వికలాంగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించనందున బాధిత వికలాంగులతో మే1వతేదీన రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు వికలాంగుల హక్కుల వేదిక జాతీయప్రధానకార్యదర్శి మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల కాలనీ లోని వికలాంగులకు చెందిన 279, 280, 254, 254ఏ ప్లాట్లను సకలాంగుల ఆక్రమించుకుని ఇళ్లు కడు తున్నారని , ప్రభుత్వ అధికారుల ద్వారా ఇది ప్రభుత్వ భూమి అని బోర్డుపెట్టించినా కూడా, దాన్ని పీకి వేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించు కున్నా చర్యలు లేవన్నారు. వికలాంగులు పోలీసు కేసులు పెట్టినా కూడా అధికారులనుండి చర్యలు లేవన్నారు. మే1వతేదీన రిలే నిరాహారదీక్షలు చేపడు తున్నామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మండలానికి చెందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మాధవి, ప్రమీల, మనోరమ, దావూద్ లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల అభివద్ధికి, విద్యాభివద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొని యాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు: పాఠశాలల్లో సామాజిక తనిఖీ పై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్థానిక ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖా ధికారిఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డివిజనల్ రిసోర్స్ పర్సన్ షేక్ ఇస్మాయిల్ పాఠశాలల్లో సామాజిక తనిఖీ ఉద్దేశాన్ని, ఆవశ్యకతను, విధివిధానాలను సమగ్రంగా తెలియజేశారు.ఈ సందర్భంగా డిఆర్‌పి ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇది ఆర్థికపరమైన ఆడిట్ కాదనీ, పాఠశాల పనితీరుకు సంబంధించిన ఆడిట్ మాత్రమేనని, పాఠశాలల పనితీరు మూల్యాంకనాన్ని తల్లిదం డ్రుల కమిటీ సమక్షంలో స్కూల్ పర్ఫామెన్స్ ఎవాల్యుయేషన్ టూల్‌అనే యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ రాజేంద్ర కుమార్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు ఏర్పాటు

ప్రజాశక్తి-సంగం: బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ప్రారంభమైంది.విద్యార్థులు పరీక్షా కేంద్రాన్ని చేరుకొని తమ గదుల నంబర్లు చూసుకుని పరీక్షా కేంద్రం లోకి వెళ్లారు. పోలీస్‌లు, సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహాలక్ష్మి మాట్లాడుతూ ఉదయం జరిగే ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 270 మంది, మధ్యాహ్నం జరిగే ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు 220 మంది హాజరవుతారని తెలిపారు. అన్నీ మౌలిక వసతులు ఏర్పాట్లు చేశామని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వేసవి నేపథ్యంలో పాఠశాల అవరణలో ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

పంచాయతీలకు అవార్డులు

ప్రజాశక్తి-బిట్రగుంట: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బోగోలు మండలంలో ఉన్న 16 పంచాయతీలకు అవార్డులను ఎంపీడీఓ గోవిందరాజులు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ సర్పంచు లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీటీసీలకు ప్రదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మేకల సుజాత, ఈవోపీఆర్డీ శ్రీదేవి, సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యద ర్శులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

కావలి: స్థానిక బలిజ-కాపు సంక్షేమసంఘం సంఘం ఆధ్వర్యంలో 16మంది బలిజ, ఒంటరి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు తోట వెంకట శేషయ్య దాతృత్వంలో ఈ చీరెల పంపకం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశానికి సంఘ గౌరవాధ్యక్షులు సూరిశెట్టి గోపికిషన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.జి.కృష్ణయ్య, యాదాల హరిబాబు, పసుపులేటి శ్రీనివాసులు, అళహరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని తెలియజేస్తాం

ప్రజాశక్తి-సీతారామపురం: ఇటీవల కురిసిన అకాల వర్షానికి బసినేనిపల్లి పంచాయతీలో నేలమట్టమైన మొక్కజొన్న పంట నష్ట వివరాలను ఉన్నతాధి కారులకు తెలియ జేస్తామని ఉదయగిరి ఏడీఏ బాలాజీ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బసినేని పల్లెలో వర్షానికి నేలమట్టమైన మొక్కజొన్న పంటను పరిశీలించారు. పంట నష్ట వివరాలను ఉన్నతా ధికారుల దష్టికి తీసుకెళ్తా మన్నారు. ఆయన వెంట సీతా రామపురం, దుత్తలూరు మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, వెంకట సుబ్బయ్య తదితరులున్నారు.

వాహనం యజమానికి అప్పగింత

ప్రజాశక్తి-ఉదయగిరి: ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార వాహనంను నెల్లూరుకు చెందిన వాహన యజ మాని షావుద్దీన్‌కు సిఐ గిరిబాబు అప్పగించారు. సోమవారం స్థానిక పెట్రోల్ బంక్ ఆవరణలో ఉన్న ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార వాహనం తన పేరుపై ఉందని నెల్లూరుకు చెందిన సయ్యద్ షావుద్దీన్ వాహనం తీసుకొని వెళుతుండగా మేకపాటి వర్గీయుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న సిఐ గిరిబాబు, ఎస్ఐ ప్రభాకర్ రంగ ప్రవేశం చేసి వాహన పత్రాలు పరిశీలించారు. అనం తరం నెల్లూరుకు చెందిన వాహనం యజమానికి ప్రచార రథాన్ని అప్పగించారు.

డెంగీతో గిరిజన మహిళ మృతి

ప్రజాశక్తి-అల్లూరు: మండలంలోని గాలి దిబ్బల గ్రామంలో డెంగీతో మానికల బుజ్జమ్మ(35) అనే గిరిజన మహిళ ఆదివారం మతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గత వారం రోజుల నుంచి డెంగీ జ్వరం అధికంగా ఉండడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు బంధువులు తెలియజేశారు. గత 15 సంవత్సరాల క్రితం భర్త చనిపోగా ఇద్దరు కుమార్తెలను కాయకష్టం చేసి జీవనం సాగిస్తూ ఉండేదని విచారం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వా నంగా ఉందని పలువురు గిరిజనులు వాపోయారు. కలుషిత నీరు కారణంగా విష జ్వరాలు తీవ్రంగా విజంభిస్తున్నాయని ప్రతి ఇంట్లో బాధితులు ఉన్నారని తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని శ్రీ సాయిబాబ ఆలయంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. విజయవాడకు చెందిన అల్లు దినేష్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సంయుక్త దాతత్వంతో అందించిన నిత్యావసర సరుకులను మండలంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు ఆలయ నిర్వహకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు శ్రీనివాసులు రమణయ్య, మాలకొండయ్య, కాంతారావు, ఆస్పత్రి సిబ్బంది సిహెచ్ఒ రాజశేఖర్ రాజు, వెంకటేశ్వర్లు, మురళి, ఎఎన్ఎం జానకి పాల్గొన్నారు.

పొగాకు బేళ్లుకొనుగోళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 1261పొగాకు బేళ్లను రైతులువేలం కేంద్రానికి తీసుకు వచ్చారు.వీటిలో 1238బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.వివిధ కారణాలతో 13పొగాకు బేళ్లను తిరస్కరించారు. అధిక బరువుతో ఉన్న 10పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలోఎన్ఎస్ 01ఎన్ బి01సి ఆర్ 11ఉన్నాయి.కిలో పొగాకు గరిష్ట ధర 200రూపాయలు కనిష్ట ధర 174 రూపా యలు.సగటు ధర195.71 నమోద య్యాయి. వేలంలో 8మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొ న్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి: మనబడి నాడు నేడు ఫేస్- 2 పనులను ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ ఎంఇఒ మస్తాన్‌వలి పరిశీలన చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి, ఎంపీపీ ఎస్ ఉదయగిరి మెయిన్, ఎంపీపీ ఎస్ ఉదయగిరి నార్త్ పాఠశా లలో జరుగుతున్న మనబడి నాడు నేడు ఫేస్ -2 పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మనబడి నాడు నేడు ప్రతి పనిలోనూ నాణ్యత గల వస్తువులను వాడాలన్నారు. నిర్మాణంలో ఉన్న గోడలకు, స్లాబ్ కు, గోడల ప్లాస్టింగ్స్ కు ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూట వాటర్ తో క్యూరింగ్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పోలంరెడ్డిపై వైసిపి ధ్వజం

ప్రజాశక్తి-కొడవలూరు: ఎస్సీ నాయకులను కుక్కలతో పోల్చుతావా అంటూ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు పోలం రెడ్డి దినేష్ రెడ్డి పై విరుచుకు పడ్డారు. మండలంలోని నార్తురాజుపాలెం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటిదాకా కనీస పంచాయతీ వార్డు సభ్యుడిగా కూడా గెలవని చోటా నాయకుడువైన నీవు ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని ఎలా విమర్శిస్తావని ప్రశ్నించారు. ముందు స్వగ్రామంలో వార్డు సభ్యుడుగా గెలిస్తే నిన్ను నాయకుడిగా గుర్తిస్తామన్నారు. కోవూరు టికెట్ వస్తుందో రాదో కూడా తెలియదని. ముందు ఆ విషయం తేల్చు కోవాలని దినేష్ రెడ్డిని హెచ్చరిం చారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు
ఎన్టీఆర్ కాలనీ శ్రీ వేంకటేశ్వర కళాశాల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామమైన ఎన్టీఆర్ ఎస్సీ, ఎస్టీ కాలనీలు 7 రోజుల పాటు 24 నుంచి 30 వరకు చేయతలపెట్టిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంప్ లో భాగంగా మొదటి రోజున 50 మంది వాలంటీర్లు కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ, పరిస రాలు, కాలనీని వీధులలో గల చిత్తుకాగి తాలను తొలగించి శుభ్రంచేశారు.కాలనీ వాసులకు పరిస రాల శుభ్రతపై వలంటీర్లు అవగాహన కలుగ చేశారని ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్ బాబు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.